లేకపోతే వాళ్ళే నశిస్తారు. సత్త్వగుణాన్ని పెంచుకుంటే అహంకారం నశిస్తుంది. మహర్షులకి కూడా కోపాన్ని జయించడం కష్ట సాధ్యమైనప్పుడు మనం ఆ కోపవిషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో గమనించాలి. అధికారంలో ఉంటే ఎవరినీ గుర్తించలేము అనే విషయాన్ని బ్రహ్మదేవుడు, సుఖాలలో ఆనందంగా ఉన్నప్పుడు పెద్దలను పట్టించుకోకపోవడం జరుగుతుందని ఈశ్వరుడు వారుచేసిన పనులద్వారా మనకు సూచిస్తున్నారు. అతిథిని గౌరవించడం ప్రధానకర్తవ్యం. అతిథి, అభ్యాగతః స్వయం విష్ణుః అని చెప్తుంది శాస్త్రం. అతిథిని గౌరవించకపోతే ఏ స్థితిగతులు కలుగుతాయో మునిశాపాలవలన మనం తెలుసుకోవాలి. బ్రహ్మకి భూలోకంలో ఉనికేలేదు. రుద్రుడికి రూపమే మారిపోయింది. విష్ణువు చెట్లు పుట్టలు పట్టుకుని తిరగవలసిన స్థితివచ్చింది. కనుక అహంకారాన్ని వదిలి పెట్టి సత్త్వగుణాన్ని పెంచుకుంటే పూజనీయుడు, గౌరవనీయుడు అవుతాడు. విష్ణువు ముందు మునిని పట్టించు కోకపోయినా తప్పు తెలుసుకుని వినయంతో సేవచేసి మహర్షికోపాన్ని తగ్గించి ఆయన అనుగ్రహానికి పాత్రుడైన విషయాన్ని గుర్తించాలి.

ఇంతలో భూదేవి పరుగులు పెడుతూ వచ్చింది " దేవా ! కలియుగంలో అధర్మం బాగా పెరిగిపోయింది. ఆ పాప భారాన్ని మోయలేక పోతున్నాను. నువ్వు భూలోకంలో అవతరించి నన్ను కాపాడు " అంటూ ప్రార్థించింది. వెంటనే శ్రీమన్నారాయణుడు శ్రీనివాసుడు అనే పేరుతో వైకుంఠంనుండి భువికి దిగివచ్చి శ్రీలక్ష్మికోసం వెతకడం మొదలుపెట్టాడు. శేషాద్రి కొండలలో ఒకపుట్టను తన నివాసంగా ఎంచుకున్నాడు.

అప్పటికి ఆ శేషాద్రి పర్వత ప్రాంతాలను చోళరాజైన ఆకాశరాజు పరిపాలిస్తున్నాడు. అతడికి సంతానం లేదు. సంతానం కోసం పుత్రకామేష్టి యాగం చేద్దామని సంకల్పం చేసుకుని భూమిని దున్నుతున్నాడు. ఇంతలో నాగలికి ఒక బంగారు పెట్టెతగిలింది. మహారాజు పెట్టె తెరిచి చూశాడు. అందులో మహాలక్ష్మీ కళతో ఉన్న ఒక బాలిక కనిపించింది. ఆమెయే భూలోకానికి దిగివచ్చిన శ్రీ మహాలక్ష్మి. ఆకాశరాజు యాగంచేయకముందే యాగఫలితం చేతికి అందేసరికి మిక్కిలి సంతోషించాడు. ఆ పాపకు " పద్మావతి " అని పేరు పెట్టుకున్నాడు. అల్లారుముద్దుగా పెంచుతున్నాడు. పద్మావతి యుక్తవయస్కురాలయ్యింది. ఆ పద్మావతి ఒకనాడు వనవిహారంచేస్తూ మహాలక్ష్మిని వెదుకుతున్న శ్రీనివాసుడిని చూసింది. ఆ క్షణంలోనే అతడిపట్ల మోహపరవశు రాలయ్యింది. ఆ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. ఆకాశరాజు వచ్చి చూసి శ్రీనివాసుడి తేజోరూపమునకు ఆశ్చర్యపోయి అతడే శ్రీ మహావిష్ణువు అని భావించి, తనకుమార్తె పద్మావతినిచ్చి, వివాహం చేశాడు.

ఆకాశరాజు తరువాత తొండమానుడు ఆ రాజ్యానికి మహారాజయ్యాడు. శ్రీనివాసుడు వేంకటేశ్వరుడు అనే పేరుతో శేషాద్రి మిదనే కలియుగం చివరివరకు ఉండిపోవాలని నిశ్చయించుకున్నాడు. వెంటనే సాలగ్రామ శిలారూపాన్ని ధరించి శ్రీదేవి, భూదేవులతో కలిసి నివసిస్తున్నాడు. తొండమానుడు శ్రీ వేంకటేశ్వరుడికి ఆలయ గోపురాలను నిర్మించాడు. ఆనాటి నుండి ఈ నాటికీ తనను సేవించే భక్తులకు కల్పవృక్షంవంటివాడై కోరిన కోరికలను తీరుస్తూ శ్రీనివాసుడు భక్తులను సంరక్షిస్తున్నాడు. బ్రహ్మదేవుడు చెప్పిన మాట ఈ విధంగా ఫలించింది.



నవగ్రహాలలో ఏడవవాడు శనిదేవుడు. ఒకసారి అతడికి తనని ఎవరూ భక్తితో సేవించడం లేదనీ, భయంతో మాత్రమే పూజిస్తున్నారనీ బాధకలిగింది. వెంటనే కలియుగదైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామిని గురించి తపస్సు చేశాడు. శ్రీనివాసుడు శనిదేవుడికి ప్రత్యక్షమయ్యాడు . శనిదేవుడు "స్వామీ ! నా పేరు వినీ వినడంతోటే ప్రజలంతా భయపడుతున్నారు. దేవతలందరినీ పూజించినట్లుగా నన్ను పూజించడం లేదు. ఇకమీదట నుండి నాకు ప్రీతికరమైన శనివారంనాడు నన్ను ధ్యానించి, ఆరాధించిన తరువాతనే నిన్ను పూజించే వాళ్ళకి సమస్త దేవతలను పూజించిన ఫలం ఆ ఒక్కరోజులోనే రావాలి" అని కోరుకున్నాడు . శని దేవుడు కోరినవరం అతడు అన్నమాటలు విన్న శ్రీవేంకటేశుడు చిరునవ్వు నవ్వాడు. "శనైశ్చరా ! నీ కోరిక చాలా బాగుంది. అయినా నీకూ నాకూ తేడా ఏముంది ? చెప్పు. ఆరువారాలు దాటిన తరువాత వచ్చే ఏడవవారం అంటే ఇష్టపడతావు, నేనేమో ఆరుకొండలు దాటినాక ఏడవకొండమీద నివాసం ఉంటాను. నువ్వు నీలపు రంగులో ఉంటావు. నేనూ నీలపురంగులోనే ఉంటాను. నువ్వు శనిదేవుడివి. నేను శనిదేవుడినే. శం అంటే సుఖము, నీయతే అంటే ఇతడివలన భక్తులకు అందిచబడుతుంది. నువ్వు తలుచుకుంటే నీ భక్తులను మహారాజ్యాలకు అధిపతులను చేస్తావు. నేనూ అంతే కదా ! నువ్వు ఏడవగ్రహానివి. నేడు ఏడుకొండలమీద ఉంటాను. సామాన్య మానవులకు ఈ విశేషాలు ఏవీ తెలియవు. కనుకనే నువ్వంటే భయపడుతున్నారు. నిన్నూ,నన్నూ వేరుగా చూస్తున్నారు. నువ్వుకోరిన వరాన్ని ఇస్తున్నాను. భక్తులు ఒక శనివారంనాడు మొదలుపెట్టి ఏడు శనివారాల పాటు నిన్ను ముందుపూజించి, తరువాత నన్ను పూజిస్తూ ఒక మహావ్రతంగా చేస్తారో వాళ్ళకి నువ్వు ఇచ్చేఫలంతోపాటు నా సంపూర్ణమైన అనుగ్రహం కూడా లభిస్తుంది. వాళ్ళు సమస్త శనిదోషాలనుండి విముక్తులై సౌఖ్యాన్ని పొందుతారు. ఆయురారోగ్య, ఐశ్వర్యాది, సమస్త శ్రేయస్సులనూ పొందుతారు. ఇందులో ఏమీ సందేహ పడనక్కరలేదు" అని వరం ఇచ్చాడు.

శౌనకాది మహర్షులంతా సూతుడు చెప్పింది విని చాలా ఆనందించి "ఈ సప్తశనివార వ్రతాన్ని చేసి శ్రీనివాసుడి అను గ్రహం పొందినవారి గురించి చెప్పు" అని అడిగారు సూతమహర్షిని, సూతుడు చెప్పడం మొదలు పెట్టాడు.

## కుమ్మరివాని నిశ్చల భక్తి

భగవంతుడు కృతయుగంలో నరసింహస్వామిగను, త్రేతాయుగంలో శ్రీరాముడిగను, ద్వాపరయుగంలో శ్రీకృష్ణునిగను, కలియుగంలో శ్రీ వేంకటేశ్వరునిగను వెలిసాడు అని ఆదిత్యపురాణం చెప్పింది.

స్కాంద పురాణమున, కార్తికేయుడు కృతయుగంలో స్కందుడిగా, త్రేతాయుగంలో కుమారస్వామిగా, ద్వాపరయుగంలో సుబ్రహ్మణ్యుడిగా, కలియుగంలో శ్రీ వేంకటేశ్వరస్వామిగా అవతరించాడని చెబుతోంది.

భగవంతుడైన శ్రీహరి షణ్ముఖునిగా అవతరించి కలియుగంలో ఏకముఖుడైన కుమారస్వామిగాను, వేంకటాచలపతిగాను దర్శనమిస్తున్నాడు అని మార్కండేయ పురాణంలో ఉన్నది.

కుమ్మరివాడి భక్తిని, శ్రీవేంకటేశ్వరుని అనుగ్రహమును తిరుపతికి దగ్గరలో ఉన్న పల్లెలో జరిగిన సంఘటనను బట్టి మనం గ్రహించవచ్చు. తిరుపతికి దగ్గరలో ఒకపల్లె ఉన్నది. ఆ ఊరిలో ఒక కుమ్మరివాడు ఉన్నాడు. అతడు చాలా పేదవాడు. కుండలను తయారుచేసి, వాటిని అమ్ముకుని జీవించేవాడు. అతడికి శ్రీ వేంకటేశ్వరునిపై భక్తి మెండుగా ఉన్నది. చాలాకాలంగా దేవుడిని పూజించాలని ఉన్నా, కుటుంబ పరిస్థితినిబట్టి, అతడికి ఆ అవకాశం లభించేది కాదు. అందుకని తానుసారెపై కుండలను తయారుచేసే ప్రదేశంలోనే శ్రీ వేంకటేశ్వరస్వామివారి ప్రతిమను ఏర్పాటు చేసుకున్నాడు. సారెమీద కుండలను తయారుచేసేటప్పుడు తన చేతికి అంటిన మట్టినే పువ్వుగా తయారుచేసి భక్తితో స్వామివారి ప్రతిమ యొక్క పాదాల దగ్గర పెట్టేవాడు. ఆ విధంగా అక్కడ పనిచేసినంతకాలం అతడిచేతికి అంటిన మట్టిని పువ్వులుగా చేసి స్వామివారి ప్రతిమదగ్గర పెట్టడం అతడికి నిత్యకృత్యమయ్యింది.

ఆ ప్రాంతాన్ని పరిపాలించే మహారాజు భక్తికలవాడే. అతడు ప్రతిరోజు వేంకటాచలానికి వెళ్ళి స్వామివారిని బంగారు పూలతో అర్చించేవాడు. కాని ప్రతిరోజు అతడు అర్చించిన బంగారుపూలకు బదులుగా అక్కడ మట్టిపూవులు ఉండేవి. తొండమానుడు ఈ విషయాన్ని గమనించాడు. తాను పెట్టిన బంగారుపూలస్థానంలో మట్టిపువ్వులు ఎందుకు, ఎలా ఉంటున్నాయో, ఎవరు పెడుతున్నారో మహారాజుకి అంతుపట్టలేదు. అర్చకులే తాను పెట్టిన బంగారు పుష్పాలను తీసి వేసి మట్టిపూలను పెడుతున్నారేమో అని అనుమానించాడు. అసలు విషయం తెలుసుకోవడం కోసమని తన భటులను కాపలా పెట్టాడు. రాజు ఎన్నివిధాలుగా ప్రయత్నించినా బంగారు పూలస్థానంలో మట్టిపూలే స్వామివారి దగ్గర ఉండేవి. మహారాజుకి ఆ విషయంలో మానసిక వ్యథ పెరిగింది. చింతతో పీడింపబడుతున్న మహారాజుకి శ్రీ వేంకటే శ్వరుడు కలలో కనిపించాడు. " రాజా ! ఇక్కడికి దగ్గరలో భీముడు అనే కుమ్మరి ఒకడు ఉన్నాడు . అతడు కుండలుచేస్తూ కూడా నన్ను నిత్యము ధ్యానిస్తూన్న మూఢ భక్తుడు. ఎటువంటి స్థితిలోనూ నన్ను తలుచుకోవడంగాని, ధ్యానించడంగాని మానని మహాభక్తుడు అతడు. అతడి యొక్క భక్తి ప్రభావంతోనే అతడు అక్కడ పెట్టిన మట్టిపూలు ఇక్కడ నా సన్ని ధానానికి వస్తున్నాయి. నువ్వు పెట్టిన బంగారుపూలు అతడు పెట్టిన పూల ముందు నిలువలేక అదృశ్యమైపోతున్నాయి. భక్తిలో అతడు నీకంటె ఉత్తముడు. విచారించకు" అని చెప్పి రాజుని ఊరడించాడు.

మహారాజుకి తన కలలో వేంకటేశ్వరుడు చెప్పిన మాటలు మనసులో ముద్రపడినాయి. తన కలను, స్వామివారిమాట లను పరిశీలించుకోవటానికి వేంకటాచలానికి దగ్గరలో ఉన్న పల్లెలలో భటులతో కలిసి తిరుగుతున్నాడు. ఒకపల్లెలో సారెమీద కుండని పెట్టి త్రిప్పుతూ చేతికి అంటిన మట్టిని పువ్వుగా చేసి తన దగ్గరలో ఉన్న శ్రీ వేంకటేశ్వరుని ప్రతిమదగ్గర పడేటట్లుగా నేర్పుగా విసురుతూ కుండలను చేస్తున్న భీముడిని చూశాడు మహారాజు. మహారాజు మిక్కిలి ఆశ్చర్య పోయాడు.



రాజు భీముడి దగ్గరకు వెళ్ళి " నువ్వు స్వామిని మట్టిపూలతో పూజిస్తున్నావెందుకు ? నీకు పూజకి పూలు దొరకడం లేదా ? నువ్వు సారెను త్రిప్పుతూ వచ్చిన మట్టిని పువ్వుగాచేసి స్వామివారి దగ్గరపడేవిధంగా విసరడం విచిత్రంగా ఉంది. నీ ఉద్దేశ్యాన్ని వివరంగా చెప్పు" అని అడిగాడు. భీముడు రాజుకు నమస్కరించి మీవంటివారు రావడంవలననే నాయిల్లు పవిత్రమైంది. నేను ఏమిచదువుకోని మూర్ఖుడిని. స్వామిని ఏవిధంగా పూజించాలో కూడా తెలియని వాడిని నేను పరమదరిద్రుడిని. కుండలను చేయనిదే నా కుటుంబాన్ని పోషించుకోవడం గడవదు. కనుక నేను ఉదయంనుండి సాయంకాలంవరకు కుండలను చేయకతప్పదు . కాబట్టి నేను తీరిక లేక ఈ విధంగా చేస్తున్నాను. నన్ను క్షమించండి. నేను శ్రీ వేంకటేశ్వరస్వామివారినే నమ్మినవాడిని. చేతికి అంటిన మట్టినే పువ్వుగా చేసి ఈ ప్రకారంగా స్వామికి సమర్పించు కుంటూ, స్వామిని తలుచుకుంటూ సారె దగ్గర నుండి లేవలేని స్థితిలో ఉండడంవలననే ఈ విధంగా మట్టిపూలను స్వామివారి దగ్గర పడేవిధంగా విసురుతున్నాను" అంటూ భయభక్తులతో వినయ పూర్వకంగా మహారాజుకి తన పరిస్థితిని వివరించాడు.

కుమ్మరివాడి మాటలు విన్న రాజు మిక్కిలి ఆశ్చర్యపోయాడు. కుమ్మరి వాడి భక్తికి మెచ్చుకుని అతడికి ధనమునుఇచ్చి తన రాజ్యానికి తిరిగి వెళ్ళాడు తొండమాన్ మహారాజు. ఆ తరువాత కొంతకాలానికి భీముడు మరణించి స్వర్గానికి చేరుకున్నాడు. శ్రీ వేంకటేశ్వరుడు భీముడి భక్తికి మెచ్చుకుని మహారాజుకు కలలో కనిపించి " నాకు ఇకనుండి ప్రసాదాలను మట్టిపాత్రలతోనే నివేదన చేయించమని" చెప్పాడు. ఆనాటి నుండి ఈనాటికీ స్వామివారి సన్నిధిలో ఆ ఆచారాన్నే పాటిస్తూ మట్టికుండలతోనే ప్రసాదాన్ని స్వామివారికి నివేదన చేస్తూ ఆరాధించడం జరుగుతోంది.

కనుక మనం గ్రహించాల్సింది ఏమిటంటే భగవంతుని ఆరాధించడానికి ప్రధానంగా ఉండవలసింది, కావలసినది భక్తి మాత్రమే. భక్తికి మాత్రమే భగవంతుడు వశుడై ఉంటాడు. తొండమానుడు నేను అతివిలువైన బంగారుపూలతో పూజిస్తున్నాను అనుకున్నాడు. కాని నేను మహారాజుని అనే విషయం పక్కన పెట్టలేకపోయాడు. భీముడు తానెవరో, తానేం చేస్తున్నాడో కూడా మరచి తనపనితాను చేసుకుంటూనే స్వామిని అనన్యత్వంతో చింతిస్తూ తన శక్తిననుసరించి మట్టిపూలతోనే ఆరాధించాడు. తొండమానుడూ పరమభక్తుడే. కనుకనే కలలోనైనా స్వామిదర్శనం, సంభాషణలను అనుభవించగలిగాడు. తాను వేసినపూలు లేకుండా పోతున్నాయే అన్న బాధతప్ప అతనిలో మరొక ఆలోచన లేకపోవడమే అతడి అదృష్టం. కాబట్టి భగవదారాధనకు కావలసినది ఆడంబరం కాదు ఆచరణమే. మనం పాటించవలసినది ఆచరణలనే అనే విషయం గుర్తించి ప్రవర్తిస్తుండాలి. శక్తికిమించి చేయకూడదు. శక్తి ఉండి లోపంచేయకూడదు .

# శనివార వ్రతకథ ( దేవదత్త దంపతుల కథ )

పూర్వం కాంచీపురంలో దేవదత్తుడు అనే బ్రాహ్మణుడు ఉండేవాడు. అతడు వేదవేదాంగ పారంగతుడు. ఆ బ్రాహ్మణుని భార్య మాలిని, వాళ్ళిద్దరూ గృహస్థధర్మాన్ని చక్కగా పాటిస్తుండేవాళ్ళు. అతిథులనీ, అభ్యాగతులనీ ఆదరిస్తుండే వాళ్ళు వాళ్ళకి ఇలవేలుపు శ్రీ వేంకటేశ్వర స్వామియే. ఒకరోజున కాశీయాత్ర చేసి తిరిగివచ్చిన ఒక బ్రాహ్మణోత్తముడు ఆ బ్రాహ్మణుని ఇంటికి వచ్చాడు. దేవదత్తుడు, అతడి భార్యమాలిని ఆ బ్రాహ్మణుని సాక్షాత్తు వేంకటేశ్వరస్వామిగా భావించి, అతిధి మర్యాదలు చేశారు.

భోజనం అయిన తరువాత ఆ బ్రాహ్మణుడు ఆ దంపతుల జాతకాలను పరిశీలించి చూశాడు. జాతకం ప్రకారంగానూ, గోచార ప్రకారంగానూ దేవదత్తుడికి శనిదోషంవలనే అపమృత్యువు కలిగే సూచనలు బాగా కనిపిస్తున్నాయనీ, ఆ అపమృత్యు దోషాన్ని నివారించుకోవడం కోసం సప్త శనివారితముచేసి ముందుగా శనైశ్చరుడినీ, తరువాత వేంకటేశ్వర స్వామినీ భక్తిశ్రద్ధలతో ఆరాధించమని సూచించాడు. “అమ్మా ! నువ్వు శ్రద్ధలో నీ భర్తతో కలిసి శనివారవ్రతం చెయ్యాలని, నీ భర్తని ఆ వ్రతం చెయ్యడానికి నువ్వే ప్రోత్సహించాలని, తద్వారా ని సౌభాగ్యాన్ని నిలుపుకోవాలి” అని హెచ్చరించారు. సప్తశనివార వ్రతాన్ని కూడా ఆ దంపతులకు వివరంగా బోధించి మరీ నెలవు తీసుకుని వెళ్ళాడు.

దేవదత్తుడికి తారాబలం, చంద్రబలాలు సరిపోయిన ఒకమంచి శుభగినాన ఆ బ్రాహ్మణ దంపతులిద్దరూ బ్రహ్మ ముహూర్తంలో (తెల్లవారు జామున 4 గంటలకు) లేచి స్నాన ధ్యానాదులను నిర్వర్తించుకొని, ఇంటిలో ఈ శాన్యభాగంలో పూజాపీఠాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మండపాన్ని వేసి, శ్రీ వెంకటేశ్వరుని చిత్రపటాన్ని పెట్టి పూజా సామాగ్రిని నివేదన చేయవలసిన పదార్థాలనూ సిద్ధం చేసుకున్నారు. అంటే ఉదయం పూట కొబ్బరికాయలూ, అరటి పళ్ళూ, నల్ల ద్రాక్షపళ్ళూ, ఏడు చిమ్మిలి ఉండలూ సిద్ధంచేసుకోవాలి. సాయంకాలందాకా ఉపవాసం ఉండాలి. సాయంకాలం పళ్ళూ, కాయలతో పాటు ఏడు లడ్డూలు కూడా నైవేద్యానికి సిద్ధం చేసుకోవాలి. సాయంకాలం కూడా పూజ చేసుకుని ఒక బ్రాహ్మణునిపిలిచి ఆయనకు భోజనం పెట్టి, ఆ తరువాత వారు భుజించాలి అలా మొదటి రోజు వ్రతాన్ని యధావిధిగా నిర్వర్తించారు. ఆ విధంగా వరుసగా వాళ్ళు ఏడు శనివారాలపాటు వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

ఏడవ శనివారం వ్రతం పరిసమాప్తి చేసి భోజనం చేసి కొంతసేపు శ్రీ వేంకటేశ్వరస్వామి మహిమలను వర్ణించుకుంటూ కాలాన్ని గడిపి ఏ మధ్య రాత్రిలో కాస్త నిద్రపోయారు. ఆ దంపతుల భక్తిశ్రద్ధలకు, పూజా విశేషాలకూ ప్రసన్నుడై శ్రీ వేంకటేశ్వరుడు మాలినీదేవికి కలలో సాక్షాత్కరించి “ఓ పరమసాధ్వీ ! మీ దంపతులిద్దరూ శ్రద్ధాభక్తులతో నన్ను ఏడు శనివారాలపాటు పూజచేశారు. నాకు చాలా సంతృప్తి కలిగింది.



ఆ వ్రత ప్రభావం వలన నీ భర్తకు గల శనైశ్చర దోషం అపమృత్యు భయం కూడా తొలగిపోయినాయి. అతడికి రాబోయే జన్మలోని ఆయుర్దాయాన్ని ఈ జన్మలోకి తీసుకునివచ్చి, ఇతడిని సంపూర్ణమైన ఆయుర్దాయం కలవాడిని చేశాను. మీరిద్దరూ సుఖశాంతులతో ఆనందంగా వందసంవత్సరాలు జీవిస్తూ ధర్మార్థ కామమోక్షాలనే నాలుగు పురుషార్థాలను సాధించుకుంటూ మీ మానవ జీవితాన్ని సార్థకం చేసుకోండి” అని ఆశీర్వదించి అదృశ్యమైనాడు. వెంటనే ఆమె లేచి, భర్తను కూడా లేపి తనకు వచ్చిన కలను పూర్తిగా వినిపించింది. ఆ బ్రాహ్మణుడు కూడా మిక్కిలి సంతోషించి భార్యను అభినందించాడు.

ఒకనాటి శుభముహూర్తంలో ఆదంపతులిద్దరూ శ్రీ వేంకటేశ్వరుని దర్శనం కోసం తిరుపతికొండకు వెళ్ళి మొక్కులు తీర్చుకుని, ఆ స్వామిని మనసారా స్తోత్రం చేసి, ప్రసాదం స్వీకరించి తిరిగివచ్చారు. ఇంటికి వచ్చాక బ్రాహ్మణులను పిలిచి, అన్నసంతర్పణచేసి వారి ఆశీర్వచనాలను కూడా తీసుకున్నారు. జీవితాంతం యధాశక్తిగా శ్రీ వేంకటేశ్వరస్వామి సేవచేస్తూ చివరికి శ్రీ స్వామివారి సాన్నిధ్యాన్ని పొందారు.

కలియుగంలో శ్రీ వేంకటేశ్వరుని మించిన ఆరాధ్యదైవం లేదు. ఈ శనివారవ్రతంతో ఆ స్వామిని ఆరాధించినవాళ్ళకి శనిదోషాలు తొలగిపోయి స్వామి అనుగ్రహం కూడా లభిస్తుందని సూతమహాముని శౌనకాది మహర్షులకు వివరించాడు. మహర్షులంతా విని ఆనందించారు. కలియుగంలో శ్రీ వేంకటేశ్వరుడు ప్రత్యక్షదైవము. భక్తిశ్రద్ధలతో శ్రీ స్వామివారిని ఆరాధించిన వాళ్ళకి ఇహపరలోకాలలో భోగభాగ్యాలు కలుగుతాయి. శ్రీ స్వామివారికి మిక్కిలి ఇష్టమైన ఈ శనివార వ్రతాన్ని చేసిన వాళ్ళకి కష్టములు తొలగిపోతాయి. గ్రహబాధలు నశిస్తాయి, సంపదలు, భోగములు కలుగుతాయి. ఈ వ్రతం చేసిన వాళ్ళకి వాళ్ళ కుటుంబానికి సమస్త శుభములు కలుగుతాయి. శనివార వ్రతం చేసిన వాళ్ళకి అసాధ్యమనేది ఉండదు. ఈ కలియుగంలో శనివారవ్రతం మానవులందరికీ కల్పవృక్షంతో సమానమైనది. శనివార వ్రతాన్ని చేసి, స్వామివారిని అర్చించి స్తోత్రంచేసి యీ కధను చదువుకునే వాళ్ళు ధన్యులే. శ్రీ వేంకటేశ్వరస్వామి సర్వదేవతా స్వరూపుడే ఆయనను ఆరాధిస్తే సమస్త దేవతలు సంతోషించినట్లే. స్వామి ఆరాధనలో వస్తుసామాగ్రి మన సంపద, ఆడంబరము మొదలైన వాటికంటే మనమనసులో ఉండే భక్తిశ్రద్ధలే ముఖ్యమైనవి అని మనం గుర్తించి వ్యవహరించాలి.

కనుక మనమందరమూ మన శక్తిని అనుసరించి శనివార వ్రతాన్ని ఆచరించి శ్రీవేంకటేశ్వరుని అనుగ్రహాన్ని పొందడానికి ప్రయత్నం చేద్దాం. చేసి తరిద్దాం.

ఓం నమో శ్రీ వేంకటేశాయ

-: సర్వేజన సుఖినోభవంతు :-

## శ్రీ వేంకటేశ్వర గోవింద నామాలు

శ్రీ శ్రీనివాసా గోవిందా
శ్రీవేంకటేశా గోవిందా
భక్తవత్సల గోవిందా
భాగవతప్రియ గోవిందా
నిత్యనిర్మల గోవిందా
నీలమేఘశ్యామ గోవిందా
పురాణపురుష గోవిందా
పుండరీకాక్ష గోవిందా
నందనందన గోవిందా
నవనీతచోర గోవిందా
పశుపాలక శ్రీ గోవిందా
పాపవిమోచన గోవిందా
దుష్టసంహార గోవిందా
దురిత నివారణ గోవిందా
శిష్టపరిపాలక గోవిందా
కష్టనివారణ గోవిందా
వజ్రమకుటధర గోవిందా
వరాహమూర్తి గోవిందా
గోపీజనలోల గోవిందా
గోవర్ధనోద్ధార గోవిందా
దశరథ నందన గోవిందా
దశముఖమర్దన గోవిందా
పక్షివాహన గోవిందా
పాండవప్రియ గోవిందా
మత్స్యకూర్మ గోవిందా
మధుసూధనహరి గోవిందా
వరాహ నరసింహ గోవిందా
వామన భృగురామ గోవిందా
బలరామానుజ గోవిందా
బౌద్ధకల్కి ధర గోవిందా
వేణుగానప్రియ గోవిందా
వేంకటరమణా గోవిందా
సీతానాయక గోవిందా
శ్రితపరిపాలక గోవిందా
దరిద్రజన పోషక గోవిందా
ధర్మసంస్థాపక గోవిందా
అనాథరక్షక గోవిందా
ఆపద్బాంధవ గోవిందా
శరణాగతవత్సల గోవిందా
కరుణాసాగర గోవిందా
కమలదళాక్ష గోవిందా
కామితఫలద గోవిందా
పాపవినాశక గోవిందా
పాహిమురారే గోవిందా
శ్రీ ముద్రాంకిత గోవిందా
శ్రీ వత్సాంకిత గోవిందా
ధరణీనాయక గోవిందా
దినకరతేజా గోవిందా
పద్మావతీప్రియ గోవిందా
ప్రసన్నమూర్తీ గోవిందా
అభయహస్తా గోవిందా
మత్స్యావతార గోవిందా
శంఖచక్రధర గోవిందా
శార్ఙ్గదాధర గోవిందా
విరజాతీర్థ గోవిందా
విరోధిమర్ధన గోవిందా
సాలగ్రామరూప గోవిందా
సహస్రనామా గోవిందా



శ్రీ వేంకటేశ్వర గోవింద నామాలు

లక్ష్మీవల్లభ గోవిందా
లక్ష్మణాగ్రజ గోవిందా
కస్తూరితిలక గోవిందా
కాంచనాంబరధర గోవిందా
గరుడవాహన గోవిందా
గజరాజరక్షక గోవిందా
వానరసేవిత గోవిందా
వారధిబంధన గోవిందా
ఏడుకొండలవాడ గోవిందా
ఏకస్వరూపా గోవిందా
శ్రీ రామ కృష్ణా గోవిందా
రఘుకులనందన గోవిందా
ప్రత్యక్షదేవా గోవిందా
పరమదయాకర గోవిందా
వజ్రకవచధర గోవిందా
వైజయంతిమాలా గోవిందా
వడ్డికాసులవాడా గోవిందా
వసుదేవతనయా గోవిందా
బిల్వపత్రార్చిత గోవిందా
భిక్షుక సంస్తుత గోవిందా
స్త్రీపుంరూపా గోవిందా
శివకేశవమూర్తి గోవిందా
బ్రహ్మాండరూపా గోవిందా
భక్త రక్షక గోవిందా
నిత్య కళ్యాణ గోవిందా
నీరజనాభ గోవిందా
హాతీరామప్రియ గోవిందా
హరి సర్వోత్తమ గోవిందా
జనార్ధనమూర్తి గోవిందా
జగత్సాక్షిరూప గోవిందా
అభిషేకప్రియ గోవిందా
ఆపన్నివారణ గోవిందా
రత్నకిరీటా గోవిందా
రామానుజనుత గోవిందా
స్వయంప్రకాశ గోవిందా
ఆశ్రితపక్ష గోవిందా
నిత్యరక్షక గోవిందా
నిఖిలలోకేశ గోవిందా
ఆనందరూప గోవిందా
ఆద్యంతరహిత గోవిందా
ఇహపరదాయక గోవిందా
ఇభరాజరక్షక గోవిందా
పద్మదయాళో గోవిందా
పద్మనాభహరి గోవిందా
తిరుమలవాసా గోవిందా
తులసీవనమాల గోవిందా
శేషశయనా గోవిందా
శేషాద్రి నిలయా గోవిందా
శ్రీ శ్రీనివాసా గోవిందా
శ్రీ వేంకటేశా గోవిందా
గోవిందా హరి గోవిందా
గోకులనందన గోవిందా

## శ్రీ వేంకటేశ్వర సుప్రభాతము

కౌసల్యా సుప్రజా రామ పూర్వా సన్ధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నరశార్దూల కర్తవ్యం దైవమాహ్నికమ్ ! 1 !
ఉత్తిష్ఠోత్తిష్ఠ గోవింద ! ఉత్తిష్ఠ గరుడధ్వజ !
ఉత్తిష్ఠ కమలాకాంత త్రైలోక్యం మంగళం కురు ! 2 !

మాతస్సమస్త జగతాం మధుకైట భారేః
వక్షో విహారిణి మనోహర దివ్యమూర్తే
శ్రీస్వామిని శ్రితజన ప్రియ దాన శీలే
శ్రీ వేంకటేశదయితే తవ సుప్రభాతమ్. ! 3 !

తవ సుప్రభాత మరవింద లోచనే
భవతు ప్రసన్న ముఖచంద్ర మండలే
విధి శంకరేంద్ర వనితాభి రర్చితే
వృశశైలనాథ దయితే దయానిధే. ! 4 !

అత్ర్యాది సప్తఋష యస్సముపాస్య సంధ్యాం
ఆకాశసింధు కమలాని మనోహరాణి
ఆదాయ పాదయుగ మర్చయితుం ప్రపన్నాః
శేషాద్రి శేఖర విభో తవ సుప్రభాతమ్. ! 5 !

పంచాననాబ్జభవ షణ్ముఖ వాసవాద్యాః
త్రైవిక్రమాది చరితం విబుధాః స్తువంతి
భాషా పతిః పఠతి వాసరశుద్ధి మారాత్
శేషాద్రి శేఖర విభో తవ సుప్రభాతమ్. ! 6 !

ఈషత్ప్రఫుల్ల సరసీరుహ నారికేళ
పూగద్రుమాది సుమనోహర పాలికానామ్
ఆవాతిమంద మనిలః సహదివ్య గంధైః
శేషాద్రి శేఖర విభో తవ సుప్రభాతమ్. ! 7 !

ఉన్మీల్య నేత్ర యుగ ముత్తమ పంజరస్థాః
పాత్రావశిష్ట కదళీ ఫల పాయసాని
భుక్త్వాః సలీల మథకేళి శుకాః పఠంతి
శేషాద్రి శేఖర విభో తవ సుప్రభాతమ్. ! 8 !

తంత్రీప్రకర్ష మధురస్వనయా విపంచ్యా
గాయత్యనంత చరితం తవ నారదోఽపి
భాషాసమగ్ర మసకృత్కర చారరమ్యం
శేషాద్రి శేఖర విభో తవ సుప్రభాతమ్. ! 9 !

భృంగావళీ చ మకరంద రసానువిద్ధ
ఝుంకారగీత నినదైః సహసేవనాయ
నిర్యాత్యుపాంత సరసీ కమలోదరేభ్యః
శేషాద్రి శేఖర విభో తవ సుప్రభాతమ్.! 10 !

యోషాగణేన వరదధ్ని విమథ్యమానే
ఘోషాలయేషు దధిమంథన తీవ్రఘోషాః
రోషాత్కలిం విదధతే కకుభశ్చ కుంభాః
శేషాద్రి శేఖర విభో తవ సుప్రభాతమ్. ! 11 !

పద్మేశమిత్ర శతపత్ర గతాళివర్గాః
హర్తుం శ్రియం కువలయస్య నిజాంగలక్ష్మ్యాః
భేరీనినాదమివ భిభ్రతి తీవ్రనాదమ్
శేషాద్రి శేఖర విభో తవ సుప్రభాతమ్. ! 12 !

శ్రీమన్నభీష్ట వరదాఖిల లోకబంధో
శ్రీ శ్రీనివాస జగదేక దయైక సింధో
శ్రీ దేవతా గృహ భుజాంతర దివ్య మూర్తే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్. ! 13 !

శ్రీ స్వామి పుష్కరిణి కాప్లవ నిర్మలాంగాః
శ్రేయార్థినో హరవిరించి సనందనాద్యాః
ద్వారే వసంతి వరనేత్ర హతోత్తమాంగాః
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్. ! 14 !



శ్రీ శేషశైల గరుడాచల వేంకటాద్రి
నారాయణాద్రి వృషభాద్రి వృషాద్రి ముఖ్యామ్
ఆఖ్యాం త్వదీయ వసతే రనిశం వదంతి
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్. ! 15 !

సేవాపరాః శివ సురేశ కృశానుధర్మ
రక్షోంబునాథ పవమాన ధనాధినాథాః
బద్ధాంజలి ప్రవిల సన్ని జశీర్షదేశాః
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్. ! 16 !

ధాటీషు తే విహగరాజ మృగాధిరాజ
నాగాధిరాజ గజరాజ హయాధిరాజాః
స్వస్వాధికార మహిమాధిక మర్థయంతే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్. ! 17 !

సూర్యేందుభౌమ బుధ వాక్పతి కావ్యశౌరి
స్వర్భానుకేతు దివిష త్పరిశత్ప్రధానాః
త్వద్దాస దాస చరమావధి దాస దాసాః
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్. ! 18 !

త్వత్పాదధూళి భరిత స్ఫురితోత్తమాంగాః
స్వర్గాపవర్గ నిరపేక్ష నిజాంతరంగాః
కల్పాగమా కలనయా కులతాం లభంతే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్. ! 19 !

త్వద్గోపురాగ్ర శిఖరాణి నిరీక్షమాణాః
స్వర్గాపవర్గ పదవీం పరమాం శ్రయంతః
మర్త్యా మనుష్య భువనే మతి మాశ్రయంతే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్. ! 20 !

శ్రీ భూమినాయక దయాది గుణామృతాబ్దే
దేవాదిదేవ జగదేక శరణ్య మూర్తే
శ్రీమన్ననంత గరుడాదిభి రర్చితాంఘ్రే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్. ! 21 !

శ్రీ పద్మనాభ పురుషోత్తమ వాసుదేవ
వైకుంఠ మాధవ జనార్దన చక్రపాణే
శ్రీ వత్స చిహ్న శరణాగత పారిజాత
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్. ! 22 !

కందర్ప దర్ప హర సుందర దివ్య మూర్తే
కాంతా కుచాంబురుహ కుట్మల లోల దృష్టే
కల్యాణ నిర్మల గుణాకర దివ్య కీర్తే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్. ! 23 !

మీనాకృతే కమఠకోల నృసింహ వర్ణిన్
స్వామిన్ పరశ్వథ తపోధన రామచంద్ర
శేషాంశరామ యదునందన కల్కిరూప
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్. ! 24 !

ఏలాలవంగ ఘనసార సుగంధి తీర్థం
దివ్యం వియత్సరితు హేమఘటేషు పూర్ణం
ధృత్వాద్య వైదిక శిఖామణయః ప్రహృష్టాః
తిష్ఠంతి వేంకటపతే తవ సుప్రభాతమ్. ! 25 !

భాస్వానుదేతి వికచాని సరోరుహాణి
సంపూరయంతి నినదైః కకుభో విహంగాః
శ్రీవైష్ణవాః సతత మర్థిత మంగళాస్తే
ధామాశ్రయంతి తవ వేంకట సుప్రభాతమ్. !26!

బ్రహ్మాదయా స్సురవరా స్సమహర్షయస్తే
సంతస్సనందన ముఖాస్త్వథ యోగివర్యాః
ధామాంతికే తవ హి మంగళ వస్తు హస్తాః
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్. ! 27 !

లక్ష్మీనివాస నిరవద్య గుణైక సింధో
సంసారసాగర సముత్త రణైక సేతో
వేదాంత వేద్య నిజవైభవ భక్త భోగ్య
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్. ! 28 !

ఇత్థం వృషాచలపతే రిహ సుప్రభాతం
యే మానవాః ప్రతిదినం పఠితుం ప్రవృత్తాః
తేషాం ప్రభాత సమయే స్మృతిరంగభాజాం
ప్రజ్ఞాం పరార్థ సులభాం పరమాం ప్రసూతే. ! 29 !

## శ్రీ వేంకటేశ్వర స్తోత్రం

కమలా కుచచూచుక కుంకుమతో
నియతారుణి తాతుల నీలతనో
కమలాయత లోచన లోకపతే
విజయీ భవ వేంకట శైలపతే ! 1 !

సచతుర్ముఖ షణ్ముఖ పంచముఖే
ప్రముఖాఖిల దైవత మౌళిమణే
శరణాగత వత్సల సారనిధే
పరిపాలయ మాం వృష శైలపతే ! 2 !

అతివేలతయా తవ దుర్విషహై
అను వేలకృతై రపరాధశతైః
భరితం త్వరితం వృష శైలపతే
పరయా కృపయా పరిపాహి హరే ! 3 !

అధి వేంకట శైల ముదారమతే-
ర్జనతాభి మతాధి కదానరతాత్
పరదేవతయా గతితాన్నిగమైః
కమలాదయితాన్న పరం కలయే ! 4 !

కల వేణుర వావశ గోపవధూ
శత కోటి వృతాత్స్మర కోటి సమాత్
ప్రతిపల్ల వికాభి మతాత్సుఖదాత్
వసుదేవ సుతాన్న పరం కలయే ! 5 !

అభిరామ గుణాకర దాశరథే
జగదేక ధనుర్ధర ధీరమతే
రఘునాయక రామ రమేశ విభో
వరదో భవ దేవ దయా జలధే ! 6 !

అవనీ తనయా కమనీయ కరం
రజనీకర చారు ముఖాంబురుహం
రజనీచర రాజ తమోమిహిరం
మహనీయమహం రఘురామమయే ! 7 !

సుముఖం సుహృదం సులభం సుఖదం
స్వనుజం చ సుఖాయ మమోఘశరం
అపహాయ రఘూద్వః మన్యమహం
న కథంచన కంచన జాతు భజే ! 8 !

వినా వేంకటేశం న నాథో న నాథః
సదా వేంకటేశం స్మరామి స్మరామి
హరే వేంకటేశ ప్రసీద ప్రసీద
ప్రియం వేంకటెశ ప్రయచ్ఛ ప్రయచ్ఛ ! 9 !

అహం దూరదస్తే పదాం భోజయుగ్మ
ప్రణామేచ్ఛయా గత్య సేవాం కరోమి
సకృత్సేవయా నిత్య సేవాఫలం త్వం
ప్రయచ్ఛ పయచ్ఛ ప్రభో వేంకటేశ ! 10 !

అజ్ఞానినా మయా దోషా న శేషాన్వి హితాన్ హరే
క్షమస్వ త్వం క్షమస్వ త్వం శేషశైల శిఖామణే !



## శ్రీ వేంకటేశ్వర ప్రపత్తిః

ఈశానాం జగతోస్య వేంకటపతే ర్విష్ణోః పరాం ప్రేయసీం
తద్వక్షఃస్థల నిత్యవాసరసికాం తత్ క్షాంతిసంవర్ధినీమ్
పద్మాలంకృత పాణిపల్లవయుగాం పద్మాసనస్థాం శ్రియం
వాత్సల్యాది గుణోజ్జ్వలాం భగవతీం వందే జగన్మాతరమ్ !1!

శ్రీమన్ కృపాజలనిధే కృతసర్వలోక
సర్వజ్ఞ శక్త నతవత్సల సర్వశేషిన్
స్వామిన్ సుశీల సుల భాశ్రిత పారిజాత
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ! 2 !

ఆనూపురార్చిత సుజాత సుగంధి పుష్ప
సౌరభ్య సౌరభకరౌ సమ సన్నివేశౌ
సౌమ్యౌ సదానుభనేఽపి నవానుభావ్యౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ! 3 !

సద్యోవికాసి సముదిత్త్వర సాంద్రరాగ
సౌరభ్య నిర్భర సరోరుహ సామ్యవార్తామ్
సమ్యక్షు సాహసపదేషు విలేఖయంతౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ! 4 !

రేఖామయ ధ్వజ సుధాకల శాతపత్ర
వజ్రాంకుశాంబురుహ కల్పక శంఖచక్రైః
భవ్యైః అలంకృతతలౌ పరతత్త్వ చిహ్నైః
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ! 5 !

తామ్రోదరద్యుతి పరాజిత పద్మరాగౌ
బాహ్యైర్మహోభిరభి భూత మహేంద్ర నీలౌ
ఉద్యన్న ఖాంశుభి రుదస్త శశాంక భాసౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ! 6 !

స ప్రేమభీతి కమలాకర పల్లవాభ్యాం
సంవాహనేఽపి సపది క్లమ మాదధానౌ
కాంతా నవాఙ్మానస గోచర సౌకుమార్యౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ! 7 !

లక్ష్మీ మహీ తదనురూప నిజానుభావ
నీలాది దివ్య మహిషీ కర పల్లవానామ్
ఆరుణ్య సంక్రమణతః కిల సాంద్రరాగౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ! 8 !

నిత్యానమద్విధి శివాది కిరీటకోటి
ప్రత్యుప్త దీప్త నవరత్న మహః ప్రరోహైః
నీరాజనా విధిముదార ముపాదధానౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ! 9 !

"విష్ణోః పదే పరమ" ఇత్యుదిత ప్రశంసౌ
యౌ "మధ్వ ఉత్స" ఇతి భోగ్య తయాప్యుపాత్తౌ
భూయస్తథేతి తవ పాణితల ప్రదిష్టౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ! 10 !

పార్థాయ తత్సదృశ సారథినా త్వయైవ
యౌ దర్శితౌ స్వచరణౌ శరణం వ్రజేతి
భూయోపి మహ్యమిహ తౌ కరదర్శితౌ తే
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ! 11 !

మన్మూర్ధ్ని కాళియఫనే వికటాటవీషు
శ్రీవేంకటాద్రి శిఖరే శిరసి శ్రుతీనామ్
చిత్తేప్య నన్య మనసాం సమ మాహితౌ తే
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ! 12 !

అమ్లాన హృష్య దవనీతల కీర్ణపుష్పౌ
శ్రీవేంకటాద్రి శిఖరాభరణాయ మానౌ
ఆనందితాఖిల మనో నయనో తవైతౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ! 13 !

ప్రాయః ప్రపన్న జనతా ప్రథమావగాహ్యౌ
మాతుః స్తనావివ శిశోరమృతాయ మానౌ
ప్రాప్తౌ పరస్పర తులా మతులాంతరౌ తే
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ! 14 !

సత్త్వోత్తరై స్సతత సేవ్య పదాంబుజేన
సంసార తారక దయార్ద్ర దృగంచలేన
సౌమ్యో పయంతృ మునినా మమ దర్శితౌ తే
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ! 15 !

శ్రీశ శ్రియా ఘటికయా త్వదుపాయ భావే
ప్రాప్యేత్వయి స్వయముపేయ తయాస్ఫురంత్యా
నిత్యాశ్రితాయ నిరవద్య గుణాయ తుభ్యం
స్యాం కింకరో వృషగిరీశ న జాతు మహ్యమ్ !16!

ఇతి శ్రీవేంకటేశ ప్రపత్తిః

## శ్రీ వేంకటేశ మంగళాశాసనం

శ్రియః కాంతాయ కల్యాణనిధయే నిధయేర్థినాం
శ్రీవేంకట నివాసాయ శ్రీనివాసాయ మంగళం ! 1 !
లక్ష్మీ సవిభ్రమాలోక సుభ్రూ విభ్రమ చక్షుషే
చక్షుషే సర్వలోకానాం వేంకటేశాయ మంగళం ! 2 !
శ్రీవేంకటాద్రి శృంగాగ్ర మంగళాభరణాంఘ్రియే
మంగళానాం నివాసాయ శ్రీనివాసాయ మంగళం ! 3 !
సర్వావయవ సౌందర్య సంపదా సర్వచేతసాం
సదా సమ్మోహనాయాస్తు వేంకటేశాయ మంగళం ! 4 !
నిత్యాయ నిరవద్యాయ సత్యానంద చిదాత్మనే
సర్వాంతరాత్మనే శ్రీమద్ వేంకటేశాయ మంగళం ! 5 !
స్వత స్సర్వవిదే సర్వ శక్తయే సర్వశేషిణే
సులభాయ సుశీలాయ వేంకటేశాయ మంగళం ! 6 !
పరస్మై బ్రహ్మణే పూర్ణకామాయ పరమాత్మనే
ప్రయుంజే పరతత్త్వాయ వేంకటేశాయ మంగళం ! 7 !
ఆకాలతత్త్వ మశ్రాంత మాత్మనా మనుపశ్యతాం
అతృప్త్యమృత రూపాయ వేంకటేశాయ మంగళం ! 8 !
ప్రాయః స్వచరణౌ పుంసాం శరణ్యత్వేన పాణినా
కృపయాదిశతే శ్రీమద్ వేంకటేశాయ మంగళం ! 9 !
దయామృత తరంగిణ్యా స్తరంగైరివ శీతలైః
అపాంగై స్సించతే విశ్వం వేంకటేశాయ  మంగళం !10 !
స్రగ్భూషామ్బర హేతీనాం సుషమావహమూర్తయే
సర్వార్తి శమనాయాస్తు వేంకటేశాయ మంగళం ! 11 !
శ్రీవైకుంఠ విరక్తాయ స్వామి పుష్కరిణీ తటే
రమయా రమమాణాయ వేంకటేశాయ మంగళం ! 12 !
శ్రీమత్  సుందర జామాతృ ముని మానస వాసినే
సర్వలోక నివాసాయ శ్రీనివాసాయ మంగళం ! 13 !
మంగళాశాసన పరైర్మదాచార్య పురోగమైః
సర్వైశ్చ పూర్వైః ఆచార్యై స్సత్కృతాయాస్తు మంగళం ! 14 !
ఇతి శ్రీ వేంకటేశ మంగళాశాసనం.

